కథ

# దైవాంశ సంభూతుడు

సరసి

**మోపెడ్ రిపేరు చేయించుకుని తడిసి మోపెడైన ఖర్చుకి చిరాకు పడుతూ దాన్ని స్టార్టు చెయ్యబోతున్న సుబ్రమణ్యాన్ని ఎవరో సాధువు చెయ్యి పట్టుకుని ఆపేడు. "ఆగ్రహించకు స్వామీ. నీ ఆగ్రహం కాదు నాకు కావలసింది, అనుగ్రహం. నువ్వు అందరిలాంటి వాడివి కాదు. నీ ముఖారవిందంలో సుదర్శన చక్రం కనిపిస్తోంది నాకు. అది అందరికీ కనిపించేది కాదు. నిన్ను గుర్తించగలిగినందుకు నేను ధన్యుణ్ణి అయ్యాను. నువ్వు కారణ జన్ముడివి. దైవాంశసంభూతుడివి. అంటూ దోసిలి పట్టి కళ్లు మూసుకున్నాడు ఆ సాధువు.**

"చాల్లేవయ్యా. అసలే లేటయిపోయిందని నేనేడుస్తూంటే!" అంటూ వెళ్లబోతున్న సుబ్రమణ్యాన్ని మళ్లీ ఆపేడు సాధువు. "అలా కొట్టి పారేయకు. నీ కృప కావాలి. నూట పదహార్లిచ్చి నీ భక్తుణ్ణి ఆదరించు. నువ్వు పరమాత్మవు!"

సుబ్రమణ్యం అతడి మాటలకు ఆనందపడ్డాడు. జేబులోంచి ఐదు నోటనుకుని ఒక నోటును బయటకు తీశాడు. అది వంద నోటు. లోపలపెట్టబోతూ వుంటే సాధువు చటుక్కున పట్టుకున్నాడు సుబ్రమణ్యం చేతిని. "మానసిక దైవత్వాన్ని దైహికంగా మలినపరచకు! నీ వల్ల సమాజానికి మేలు జరగాల్సి ఉంది వెళ్లు. ఆ దిశగా ఆలోచించు!" అంటూ జనాల్లో కలిసిపోయాడు. అతడు మాయం అయిపోయాడేమో అనుకున్నాడు సుబ్రమణ్యం.

అతని మనసు మనసులో లేదు. ఏమిటీ సాధువు చెప్పేది? నిజంగా తనలో దైవత్వం ఉందా? ఉంటే ఇంతకాలం ఎవరూ గుర్తించలేదేం? సామాన్యులు గుర్తించలేరా? అటువంటి సాధువులే గుర్తిస్తారా? తనింతకాలం మానవుడిలాగానే జీవించాడే. మరి శాపవశాత్తూ అలా ఉన్నాడా తను? అలా ఆలోచిస్తూ తనింతకాలం చేసిన చేష్టల్లోని మహత్తును, అది ఏ రకంగా ఇతరులకు ఉపయోగపడిందో ఆ వైనాన్ని తలుచుకుంటూ ఇల్లు చేరుకున్నాడు.

బండి పార్కుచేసి, లోపలికి వెళ్లబోతూ వుంటే, పక్కింటి డాబా మెట్ల మీద నుంచి వాళ్ల చంటిపిల్లాడు పడిపోబోతూ కనిపించాడు. వెంటనే ఒక ఉదటున అక్కడికి దూకి ఆ పిల్లాణ్ణి పట్టుకుని ఆపేడు. వెంటనే ఆ పిల్లాడి తల్లి వచ్చి "సమయానికి దేవుల్లా వచ్చి కాపాడేరండీ. లేకపోతే మా చంటాడు ఏమైపోయేవాడో!" అంది. సుబ్రమణ్యం తనకిది మామూలే అన్నట్టు చిరునవ్వు నవ్వి ఇంట్లోకి వెళ్లిపోయాడు. రాత్రంతా



"నువ్వు పరమాత్మవు!" అని సాధువన్న మాటలు, "దేవుళ్లా వచ్చి కాపాడేరండీ" అని పక్కింటావిడ అన్న మాటలు పదే పదే గుర్తుకొచ్చి నిద్ర పట్టలేదతనికి.

మగతలో మహాపురుషుడి డ్రెస్‌లో ఒకాయన కనిపించి, "నాయనా! నిన్ను నువ్వు తెలుసుకో. నువ్వెవరివనుకుంటున్నావ్? శాపవశాత్తూ భూలోకంలో జన్మించిన గంధర్వుడివి ఆల్లిక్ దైవాంశసంభూతుడివి!!" అన్నట్టు అనిపించగానే, చటుక్కున లేచి కూర్చున్నాడు సుబ్రమణ్యం. పక్కనే నిద్రబోతున్న భార్యని లేపి చెప్పాడు మొత్తం కథంతా.

పదేళ్ల నించి భర్తని స్టడీ చేస్తున్న వెంకటలక్ష్మి పెద్దగా స్పందించలేదు. తను దేవుడి భార్యనని పొంగిపోలేదు. "ప్రతి మనిషికీ తనంత మంచివాడు, సహృదయుడు ఇంకోడు లేడనే అనిపిస్తుంది. ఇది సర్వ సాధారణం. దురదృష్టవశాత్తూ ఆ భావం మీలో ఓ రవ్వ ఓవరైంది. అది అనర్థాలకు దారితీయకుండా మొదట్లోనే తుంచివేయండి. సత్కాలక్షేపం, సదా లోచనల వల్ల జ్ఞానం వికసిస్తుంది... అవును గానీ చంటాడు ఉచ్చపోస్తున్నాడు, రబ్బరు తెమ్మని రోజూ చెబుతున్నా గుర్తుండదా మీకు? ఛీఛీ చూడండి పక్కెలా తడిపేశాడో!" అంటూ ప్రాపంచిక విషయాల్లోకి లాగేసి, రెండు చీవాట్లేసి చంటాడివైపు ఒత్తిగిలి పడుకుంది వెంకటలక్ష్మి.

ఉదయం లేచాక, వరండాలో కూర్చుని ఏదో పురాణం చదువుకుంటున్న తల్లి దగ్గరకెళ్లి కూర్చున్నాడు సుబ్రమణ్యం. ఎన్నడూ లేనిది వీడికింత ప్రేమ కలిగిందేమిటబ్బా అని పెద్దావిడ ఆశ్చర్యపోతూ వుండగా అడిగేడు. "అమ్మా, ఒకటడుగుతాను చెప్పు. మనూళ్లో నేను పసిబిడ్డగా ఉన్నప్పుడు ఎప్పుడైనా శేషనాగు పాము లాంటిదేదైనా వచ్చి నా తల వెనక పడగపట్టి నిలబట్టం చూశావా?" మహానుభావులకి, దైవస్వరూపులకి అలా పాము పడగ పట్టినట్లు చిన్నతనంలో చదువుకున్నాడు తను. "ఏమో నాయనా, శేషనాగులు, తాచు పాములూ నాకు గుర్తు లేదు గానీ నువ్వు మన ఇంటిముందున్న మురిక్కాలవలో అస్తమానూ బురద పాముల్తో ఆడుకోవడం నాకు బాగా గుర్తు. మీ నాన్నగారు అనేకసార్లు నిన్ను చావగొట్టేవారు. హు.., ఆయనే ఉండి వుంటే..." అంటూ ఆవిడ కళ్లొత్తుకుంది. "చాల్చాల్లే. ఒకటడిగితే ఒకటి చెబుతావు!" అంటూ విసుక్కుంటూ, లేచొచ్చాడు సుబ్రమణ్యం.

ఆఫీసులో ముందురోజు తన అనుభవాలని తన కొలీగ్సుకి చెప్పేదాకా స్థిమితపడలేదు సుబ్రమణ్యం. ఆఫీసులో కొత్త రిక్రూట్‌మెంట్సు లేక పని వత్తిడి ఎక్కువై నవ్వుకునే టైము గాని, టాపిక్కులు గానీ లేక చప్ప చప్పగా నెట్టుకొస్తున్న స్టాఫ్‌కి ఇదొక బ్రహ్మాండమైన అవకాశంగా లభించేసరికి, వాళ్లంతా ఆనందపడిపోయారు.

"నిజమే గురూ. ఈ మధ్య నీ వెనకమాల తలచుట్టూ వెండి కంచం లాగా వెలుగేదో కనిపిస్తోంటే, ఇంతకాలం భ్రమేమో అనుకున్నా. సారీ గురూ!" అంటూ పశ్చాత్తాప పడ్డాడు కొలీగ్ ఆదినారాయణ.



"వెనకటికి, శ్రీకృష్ణుడికి కుచేలుడు అటుకులిస్తే, సత్యభామకి పెట్టకుండా తనొక్కడే తినేశాట్ట. దాంతో సత్యభామక్కోపం వచ్చి 'చిటుకు చిటుకు' మంటూ చప్పుడు చేస్తూ నాకు పెట్టకుండా తినేశావు కాబట్టి, మానవ జన్మ ఎత్తి, 'టిక్కు టిక్కు' మంటూ టైపు కొట్టుకుంటూ భూలోకంలో టైపిస్టుగా ప్రమోషను లేకుండా పడుండమని శాపం ఇచ్చిందిట మొన్నొక స్వామీజీ చెప్పాడు. బహుశా ఆ కేసు నువ్వేనేమోరోయ్!" అంటూ గున్నేశ్వర్రావు.

రోజులు గడిచే కొద్దీ సుబ్రమణ్యం ధోరణిలో పెను మార్పులు కనిపించసాగేయి. ఫ్రెండ్సుని పిలిచి, వాళ్లడక్కపోయినా ఉచిత సలహాలు పారేసేవాడు.

"నువ్విపుడొక పెద్ద కష్టంలో ఉన్నావు అవునా?" అని ఎవర్నయినా అడిగితే వాళ్లు "అవును" అనే వారు లోకంలో కష్టాల్లేని వాళ్లెవరు ఉండరు కాబట్టి. "వెంటనే ఫలానా గుడికి వెళ్లు, ఫలానా పూజ చేయించు, ఫలానా తాయెత్తు కట్టుకో..." వంటి సలహా లిచ్చేవాడు కాదు సుబ్రమణ్యం. అవి సామాన్య సాధువులు, స్వామీజీలు ఇచ్చే అల్పమైన సలహాలని అతని ఉద్దేశం. "తల పక్క పాపిడి తియ్యకు. మధ్య పాపిడి తియ్యి. కలిసొస్తుంది! ఆ కుడి చేతికున్న ఉంగరం తీసేసి, మీ ఆవిడ ఎడమ చేతికి పెట్టు. నీ కష్టాలు తీరతాయి! రంగు చొక్కాలు వెయ్యకు, స్ట్రైయిప్సు వేసుకో, ఆ తర్వాత చూసుకో!" వంటి వెరైటీ సలహా లిచ్చేవాడు.

"ఆహా! నువ్వు చెప్పినట్టు చేస్తే కష్టాలన్నీ తొలిగిపోయాయి. ఇప్పుడు మా కుటుంబం అంతా అసలు కష్టం అంటే ఏమిటో తెలియకుండా అష్టైశ్వర్యాలతో సుఖంగా జీవిస్తున్నాం! ధన్యోస్మి!" అనేవాళ్లు కొలీగ్సు.

ఎప్పుడైనా ఏ అటెండరైనా "మీకెలా తెలుస్తాయి సార్ ఇవన్నీ?" అని అడిగితే "దైవాంశసంభూతులకి ఒకరు చెప్పేదేవిట్రా మూర్ఖుడా! ఆయన దగ్గర ఇరవై రూపాయలు తీసుకుని క్యాంటిన్ కెళ్లి పుణుకులు పట్రా ఫో!" అనేవాళ్లు. అలా వీలు చిక్కినపుడల్లా అతణ్ణి ఆట పట్టిస్తూ, అతని డబ్బుల్తో కాఫీలు, టిఫిన్లూ లాగించేసేవారు కొంతమంది.

కొద్దిరోజులు గడిచేక డ్రామాని మరింత రక్తి కట్టించడం కోసం ఓ ప్లాను వేశారంతా కలిసి. "గురూ, నువ్వు ఇంట గెలిచావు, ఇక రచ్చ గెలవాలి!" అన్నారందరూ ముక్త కంఠంతో ఒక నిర్ణయానికి వచ్చినవాళ్లల్లా.

"కాలేజీ గ్రౌండులో బహిరంగ సభ ఏర్పాటు చేసుకోండి, ప్రసంగిస్తా!" అన్నాడు సహచరులే కదా పోనీలే ఓ వరం ఇస్తే ఏం పోయిందీ అన్నట్టు.

"బహిరంగ సభ ఏర్పాట్లకి చాలా ఖర్చవుతుంది. అంత ఖర్చు నువ్వు భరించలేవు గానీ, ముందుగా మన ఆఫీసులో వాళ్లందరి ఫ్యామిలీస్‌తో కలిసి పిక్‌నిక్‌కి వెడదాం. అక్కడ నువ్వు ధర్మోపదేశంచేసి, వాళ్లకి మోక్ష మార్గం చూపించి, కష్టాలు తీరే టెక్నిక్కులు చెబుదువుగాని. మా కుటుంబాల వారికే ముందుగా ఆ బెనిఫిట్ దక్కాలి." అన్నారు వాళ్లు స్వార్థంతో రగిలిపోతూ.

ఉపదేశమైనా, ఉపన్యాసం అయినా వెరైటీగా సంస్కృత భాషతో మిళితమై, వేదాంత ధోరణిలో ఉండాలి తప్ప, సాదా సీదాగా మాట్లాడితే జనాల కెక్కదు. పైగా అది రాజకీయ నాయకుల ప్రసంగంలా ఉంటుంది. అందుకని ముందుగా కొన్ని వేదాంత గ్రంథాలు తీసి రాత్రిళ్లు కష్టపడి చదవటం ప్రారంభించేడు సుబ్రమణ్యం. సీనియర్ స్వామీజీలు, మఠాధిపతులు, తత్త్వవేత్తలు

*అప్పటికే ఆఫీసు వాళ్లంతా సపరివారంగా అక్కడకు చేరుకుని సుబ్రమణ్యం రాగానే లేచి నిలబడి నమస్కారాలు చేశారు. ఒకరిద్దరు ఆడవాళ్లు అతని కాళ్లమీద పడి, కొబ్బరి కాయలు కొట్టబోయారు. కాళ్లు నుజ్జవుతాయని భయపడి అతణ్ణి వెనక్కి లాగింది వెంకటలక్ష్మి.*

ప్రసంగించిన కేసట్లు కొని, తదేకంగా వినసాగేడు. ఎంత దేవుడి ప్రతినిధినైనా తనకు కూడా ఈ శ్రమ తప్ప లేదంటే, ఇంకా శాపం తాలూకు అవశేషం మిగిలిపోయి ఉండాలని అనుకున్నాడు సుబ్రమణ్యం. అయితే ఆ గ్రంథాలు చదువుతున్నప్పుడు, కేసట్లలో ఆ ప్రసంగాలు వింటున్నప్పుడూ అవన్నీ గతంలో తాను విన్నట్లు గానూ, ఆ అంశాలన్నీ తనకు ఆమూలాగ్రం తెలుసుకున్నట్లు గానూ అనిపించేది. బహుశా పూర్వజన్మలో అర్జునుడికి తనే బోధించాడేమోనని కూడా ఒక దశలో అనిపించిందతనికి.

వేదాంతం బోధించడమంత తేలికైన పని మరొకటి లేదనిపించిందతనికి. వెంటనే పిచ్చానందం కలిగింది. జ్ఞాన జ్యోతులేవో అతడిలో వెలిగి రెడీగా ఉన్నట్లు, వాటి సాయంతో సమాజంలోని అజ్ఞానరేఖకి దిగువున తిమిరాంధకారంలో కొట్టుమిట్టాడుతున్న వర్గాల వారికి తాను దారి చూపించబోతున్నట్టూ గోచరం కాసాగింది.

రేపు పిక్నిక్ ఉందనగా ఆ రాత్రి వెంకటలక్ష్మి అతని పక్కన చేరింది ఏదో చెబుదామని. "అనుగ్రహిస్తున్నాను చెప్పు!" అన్నాడు సుబ్రమణ్యం ప్రసన్న వదనంతో.

"అదిగో అదే వద్దంటున్నా!" కసురుకుంది. "ముందుగా మీరు మనిషవ్వండి. అప్పుడే నే చెప్పేవి మీ తలకెక్కుతాయి!" తర్వాత వెంకటలక్ష్మి చెప్పడం ప్రారంభించింది. "ఏవండీ. నా మాట కాస్తంత శ్రద్ధగా వినండి. మీ మానసిక పరిస్థితి నాకు ఆందోళన కలిగిస్తోంది. ఏ క్షణాన ఆ సాధువు మీకు కలిశాడో గానీ ఆ రోజునుంచి నా కాపరానికేదో కీడు కలిగిస్తోందనిపిస్తోంది. మిమ్మల్ని మీరు ఆత్మపరిశీలన చేసుకోండి. ఏం చేసినా, సాధించినా మనం మనిషిగానే సాధించాలి. అలౌకికమైన శక్తులూ, మహత్తులూ మనకి సంక్రమించే అవకాశం లేదు. అలా మభ్య పెట్టి ఎంతో మంది దొంగ సాధువులు, సన్యాసులు ప్రజల్ని మోసం చేస్తున్నట్టు మనం రోజా వింటున్నాం. ఇన్ని తెలిసి మీరు కూడా అదే మార్గంలో వెళ్లడంలో అర్థం ఏవన్నా ఉందా? మీ బలహీనతల్ని మీ స్నేహితులు క్యాష్ చేసుకుని, మిమ్మల్ని ఆట పట్టిస్తున్నారు. మనం రేపు పిక్నిక్‌కి వెళ్లొద్దు. ఏదైనా ఒక విషయం మీద ఉపన్యాసం ఇవ్వాలంటే ఆ అంశంలో చాలా అవగాహన ఉండాలి. వేదాంతం సముద్రం లాంటిది. దాన్ని గురించి మీరేం చెప్పగలరు? అసలు అందులో మీరు గ్రహించేదెంత?" అంది నచ్చజెప్పే ప్రయత్నంలో.

ఆమె అలా అన్నందుకు కోపం తెచ్చుకోలేదు సుబ్రమణ్యం. రాక్షసుల మీద తప్పితే ఎవరిమీదా దేవతలకి కోపాలొచ్చిన దాఖలాలు లేవు. తన భార్య, అజ్ఞానానికి, ఎదురుగా భగవత్స్వరూపాన్ని పెట్టుకుని గమనించలేని ఆమె అంధత్వానికి ఆమెపై జాలి కలిగి ఆప్యాయంగా ఆమె తల నిమిరేడు.

"ఈ రాత్రి కలలో నా సంపూర్ణ స్వరూపాన్ని చూపించి, నీ సందేహాలు తొలగించి, నీకు జ్ఞానం ప్రసాదిస్తాను, పోయి పడుకో!" అన్నాడు తాపీగా.

"నాకు తెలియని సంపూర్ణ స్వరూపం ఏం ఉండి చచ్చింది? నేను బతికుండగా మీకు బుద్ధి రాదు. నా ఖర్మ!" అంటూ తల మీద కొట్టుకుంది.

మర్నాడు అయిష్టంగానే సుబ్రమణ్యంతో పిక్నిక్కు కెళ్లింది వెంకటలక్ష్మి.

అప్పటికే ఆఫీసు వాళ్లంతా సపరివారంగా అక్కడకు చేరుకుని సుబ్రమణ్యం రాగానే లేచి నిలబడి నమస్కారాలు చేశారు. ఒకరిద్దరు ఆడవాళ్లు అతని కాళ్లమీద పడి, కొబ్బరి కాయలు కొట్టబోయారు. కాళ్లు నుజ్జవుతాయని భయపడి అతణ్ణి వెనక్కి లాగింది వెంకటలక్ష్మి.

అందరూ టిఫిన్లూ, కాఫీలు సేవించాక, పూలు జల్లిన కుర్చీలో కూర్చుని, ఆపిల్ జ్యూస్ తాగి గొంతు సవరించుకున్నాడు సుబ్రమణ్యం. మహోదాత్తమైన వేదాంత శక్తిని ఆవహింపజేసుకుని

ఉపన్యాసం ప్రారంభించాడు.

"మిత్రులారా, పండిత పుత్రులారా! సభికులారా, పండితమ్మన్యులారా!"

ఒకళ్ల మొహాలు ఒకళ్లు చూసుకున్నారు ఆ సంబోధన విని. సంబోధనే ఇంత అద్భుతంగా ఉంటే ఇక వారి దివ్య సందేశం ఇంకెంత అద్భుతంగా ఉంటుందోనని వారందరూ పిండ్రాప్ సైలెన్సుతో కూర్చున్నట్లు సుబ్రమణ్యానికి అర్థమైంది.

"మీ ముఖారవిందాలు జ్ఞానామృత మృత బోధను కైంకర్యం చేయడానికి తహ తహలాడుతూ, కళకళ లాడుతూ కనిపిస్తున్నాయి. కళావంతులారా! మనిషికి కావలసిన జ్ఞాన దీపిక పెచ్చరిల్లి అంతః కరణతో ప్రభావితమై చలించిపోయి తదనుగుణంగా ఉష్ణరాహిత్యంతో మిళితమైతేనే మనిషికి జ్ఞానతృష్ణ కలుగుతుంది" అన్నాడు ఉపోద్ఘాతంలా.

ఆ ఉపోద్ఘాతం కాస్తా విద్యుద్ఘాతంలా తగిలింది అందరికీ. ఒక్క ముక్క కూడా అర్థం కాలేదు ఒక్కళ్లకి కూడా. అర్థం కాకపోతే ఏం? పదాలు బాగున్నాయి. ధార బాగుంది. అర్థం కాకపోవడమే వేదాంత లక్షణం అని తమలో తాము అనుకుని, సుబ్రమణ్యం కొలీగ్స్ అందరూ చప్పట్లు కొట్టి "ప్రొసీడ్ గురో, ప్రొసీడ్!" అని ఉత్సాహపరిచారు.

అంతే! వేదాంత పరిభాష వెల్లువెత్తి, ధారాపాతంగా ఉత్తుంగ తరంగాల్లా సుబ్రమణ్యం నోటి వెంట ప్రవహించడం ప్రారంభించింది.

"విహితమైన సుషుప్తికి ద్యోతకమవుతుందనుకునే ప్రభానల జ్వాల ఏదయితే ఉన్నదో అది కుంచితానంద కర్మ పరిపక్వతపై ఆధారపడి, విషణ్ణ హృదయ తిర్యక్ శక్తుల ప్రభావాన్ని మంట గలిపి, ఆర్భాటోద్భవ దైహిక గుణాలని పాటకరిస్తుంది. అల్పమైన దుర్భేద్య చంచరీక మధుకోమలాలు ఎన్నటికీ కమిలిపోవు. అయితే, అప్పుడే సర్వ ప్రావీణ్యం సంక్షుభితంగా దుఃఖ గుణ చతురస్రం అయ్యే ప్రమాదం ఉన్న సంగతి మనం గ్రహించాలి. అందువల్ల తస్మాత్ జాగ్రత్త!" అన్నాడు సుబ్రమణ్యం మందహాసం చేస్తూ.

చంటిపిల్లలు మెల్లగా ఏడుపు ప్రారంభించారు. ఆడవాళ్ల మొహాల్లో ఆందోళన మొదలైంది. "ఏవండీ వెడదామండీ. బంటీగాడికి వొళ్లు వేడెక్కుతోంది. ఝడుసుకున్నాడో ఏమో!" అంది ఒకావిడ పిల్లాణ్ణి ఎత్తుకుంటూ. స్నేహితులు మాత్రం "వెరీ గుడ్! రెచ్చిపో!" అంటూ ఈలలు వేసి, కేకలు పెట్టారు.

సుబ్రమణ్యం రెట్టించిన ఉత్సాహంతో మళ్లీ ప్రారంభించారు. తనకు గానీ, ఎదుటి వాళ్లకు గానీ ఇటువంటి సువర్ణావకాశం మళ్లీ రాదని సూక్ష్మగ్రాహి అయినందున అతడు క్షణంలో గ్రహించాడు.

"చిత్త చాంచల్యంతో యోచన చేసి, అభిముఖంగా ఆవాహన చేస్తే, నియమితానందమే నిర్నిమిత్తమై భౌతిక ముక్తిని నిశ్చయిస్తుంది. ఆత్మ సంరక్షణకు దృగ్గోచరమైన భస్మకాంతులు కరుణించి, స్పష్టమైతే ఇక తప్పించుకోవడం నీ వశమా? కూపస్థ మండూకానికి కూష్మాండ లేహ్యం నైవేద్యం పెడితే ఏమవుతుంది? విలోమమే విప్రలంభం కాదా? ప్రాదుర్భూతం ఇంద్రియ నిగ్రహాన్ని ప్రశ్నిస్తే అఖండంగా వెలిగే భావ సంపత్తి వివర్ణమై క్రోధ ప్రవాసాల సంతుష్టిని పొంది, నీకు, నీ కుటుంబానికి కర్మిష్టిగా జీవ పరిపుష్టిని కలిగించి, వీగిపోతుంది. పరమాత్మ ఆస్వాదించిన అనంతత్వం ఏదీ? కనిపించదే? అది దృగ్గోచరమా? అస్థిత్వం అపసవ్య దిశలో పయనిస్తూ ఉంటే దాని దిశ మళ్లించాలి. దానికి సంయక్ దృష్టి, నిత్యపుష్టి కావాలి. అది నిన్ను ఆవహించే ఉంటుంది. అదే దుర్భేద్యమైన జ్ఞాన సోపానం. దాన్ని గమనించు ముందు. అనాడే నీకు భక్తి, ముక్తి, విముక్తి, విభక్తి! డోలాయమాన పటాటోప పరివేష్టిత ప్రచండ క్షితిజ నిక్షేప కర్మాంతర భయ భద్ర విహ్వలత్వంతో.... బ్రహ్మాండ భావ భంగ బర్బరీక బర్హిణీ బార్హత్య .... బార్హత్య ... బా... బా... " ఆయాసపడిపోతూ ఆగిపోయాడు సుబ్రమణ్యం.

ఈలోగా ముందు వరసలో భార్య 'హా...' అంటూ ఓ వెర్రికేక పెట్టి వెనక్కి విరుచుకుపడింది. అందరూ కంగారుపడి ఆమెకు సపర్యలు ప్రారంభించారు. భార్యకేదో అయిందని కృష్ణారావు బెంబేలెత్తిపోయాడు.

"సుబ్బులూ, సుబ్బులూ ... ఏమైందే? ఎలా ఉందే?" అంటూ సుబ్రమణ్యం వైపు తిరిగి "ఒరేయ్! సుబ్బిగా నీ పిచ్చి వాగుడు ఎంత పని చేసిందో చూడరా! ఎన్నో కష్టాలని, ఉపద్రవాల్ని సైతం తట్టుకున్న మా ఆవిడ నీ వాగుణ్ణి మాత్రం తట్టుకోలేకపోయిందిరా. అదేం వాగుడురా నీ బొంద, పైత్యం ప్రకోపించినట్టు? నువ్వు మాట్లాడిన దాంట్లో ఒక్క వాక్యానికైనా అర్థం ఉందా? అదిట్రా వేదాంతమంటే? పండితులెవరన్నా వింటే బూతులనుకోరూ? నువ్వు దైవాంశ సంభూతుడివి కాదురా, దైవాంశ సం 'బూతు'డివి!!" అంటూ కృష్ణారావు తీవ్రంగా దైవ దూషణ చేశాడు.

ఎప్పుడూ 'మీరు, మీరు' అని సంబోధించే తన జూనియర్, కృష్ణారావు ఒక్కసారిగా తన గౌరవాన్ని మంట కలుపుతూ 'అరే, ఒరే' అని సంబోధిస్తూ తిట్లు లంకించుకునే సరికి సుబ్రమణ్యానికి పట్టరాని ఆవేశం కలిగింది. చేతిలో సుదర్శన చక్రం ఉండి ఉంటే కృష్ణారావు చచ్చిపోయి ఉండేవాడు అనుకున్నాడు. ఇంతలో వెంకటలక్ష్మి వచ్చి, అందరికీ క్షమాపణలు చెప్పి, ఆటోలో సుబ్రమణ్యాన్ని బలవంతంగా తీసుకుపోయింది.

ఆ సాయంత్రం కృష్ణారావు సుబ్రమణ్యం ఇంటికొచ్చాడు. "స్వామీ. నన్ను క్షమించండి. ఇంక మీరు అవతారం చాలించే సమయం ఆసన్నమైంది. అదిగో పుష్పక విమానం!" అంటూ కిటికీలోంచి ఓ తెల్లటి వ్యాన్‌ని చూపించాడు. దాని మీద "మానసిక రోగ చికిత్సాలయం" అని ఎర్రటి అక్షరాలతో రాసుంది. తెల్ల బట్టల్లో ఉన్న ఇద్దరు లోపలికి వస్తూ కనిపించారు.

"పిచ్చాసుపత్రా?" ఒక్క గావుకేక పెట్టి, వంటింట్లోకి పారిపోయి, వెంకటలక్ష్మిని చుట్టేసుకుని బావురుమన్నాడు సుబ్రమణ్యం.

### ప్రియాంక ముచ్చట్లు

మిస్సిండియా కిరీటం గెలుచుకుని బాలీవుడ్‌లోకి అడుగు పెట్టిన నటి ప్రియాంకచోప్రా. "మిస్సిండియా కిరీటం గెలుచుకున్న రోజు మరువలేనిది. జీవితంలో ఎవరి మీదా ఆధారపడకుండా వుండేంతగా స్వాతంత్ర్యం సంపాదించుకోవాలనేది నా ఫిలాసఫీ. చంద్రమండలం మీద నా కోసం ఓ ఇల్లు కట్టుకోవాలని నా ఆశయం. ఆకాశం లోంచి కిందికి ఎక్కడికో లోతుల్లోకి పడిపోతాననీ, మతిస్థిమితం తప్పుతానేమో అనీ ఓ భయం నన్ను పీడిస్తుంటుంది. 'మై ఫెయిర్ లేడీ'లో ఆడ్రే హెప్‌బర్న్, 'ఉమ్రావ్ జాన్'లో రేఖ చేసిన పాత్రల వంటివి చేయాలని వుంది. దొంగతనం చేసే అవకాశమొస్తే టవర్ ఆఫ్ లండన్ నుంచి కోహినూర్ వజ్రాన్ని తీసుకొచ్చేస్తా!" అంటుంది.



"వెనకటికి, శ్రీకృష్ణుడికి కుచేలుడు అటుకులిస్తే, సత్యభామకి పెట్టకుండా తనొక్కడే తినేశాట్ట. దాంతో సత్యభామక్కోపం వచ్చి 'చిటుకు చిటుకు' మంటూ చప్పుడు చేస్తూ నాకు పెట్టకుండా తినేశావు కాబట్టి, మానవ జన్మ ఎత్తి, 'టిక్కు టిక్కు' మంటూ టైపు కొట్టుకుంటూ భూలోకంలో టైపిస్టుగా ప్రమోషను లేకుండా పడుండమని శాపం ఇచ్చిందిట మొన్నొక స్వామీజీ చెప్పాడు. బహుశా ఆ కేసు నువ్వేనేమోరోయ్!" అంటూ గున్నేశ్వర్రావు.

రోజులు గడిచే కొద్దీ సుబ్రమణ్యం ధోరణిలో పెను మార్పులు కనిపించసాగేయి. ఫ్రెండ్సుని పిలిచి, వాళ్లడక్కపోయినా ఉచిత సలహాలు పారేసేవాడు.

"నువ్విపుడొక పెద్ద కష్టంలో ఉన్నావు అవునా?" అని ఎవర్నయినా అడిగితే వాళ్లు "అవును" అనే వారు లోకంలో కష్టాల్లేని వాళ్లెవరు ఉండరు కాబట్టి. "వెంటనే ఫలానా గుడికి వెళ్లు, ఫలానా పూజ చేయించు, ఫలానా తాయెత్తు కట్టుకో..." వంటి సలహా లిచ్చేవాడు కాదు సుబ్రమణ్యం. అవి సామాన్య సాధువులు, స్వామీజీలు ఇచ్చే అల్పమైన సలహాలని అతని ఉద్దేశం. "తల పక్క పాపిడి తియ్యకు. మధ్య పాపిడి తియ్యి. కలిసొస్తుంది! ఆ కుడి చేతికున్న ఉంగరం తీసేసి, మీ ఆవిడ ఎడమ చేతికి పెట్టు. నీ కష్టాలు తీరతాయి! రంగు చొక్కాలు వెయ్యకు, స్ట్రెయిప్సు వేసుకో, ఆ తర్వాత చూసుకో!" వంటి వెరైటీ సలహా లిచ్చేవాడు.

"ఆహా! నువ్వు చెప్పినట్టు చేస్తే కష్టాలన్నీ తొలిగిపోయాయి. ఇప్పుడు మా కుటుంబం అంతా అసలు కష్టం అంటే ఏమిటో తెలియకుండా అష్టైశ్వర్యాలతో సుఖంగా జీవిస్తున్నాం! ధన్యోస్మి!" అనేవాళ్లు కొలీగ్సు.

ఎప్పుడైనా ఏ అటెండరైనా "మీకెలా తెలుస్తాయి సార్ ఇవన్నీ?" అని అడిగితే "దైవాంశసంభూతులకి ఒకరు చెప్పేదేవిట్రా మూర్ఖుడా! ఆయన దగ్గర ఇరవై రూపాయలు తీసుకుని క్యాంటిన్ కెళ్లి పుణుకులు పట్రా ఫో!" అనేవాళ్లు. అలా వీలు చిక్కినపుడల్లా అతణ్ణి ఆట పట్టిస్తూ, అతని డబ్బుల్తో కాఫీలు, టిఫిన్లూ లాగించేసేవారు కొంతమంది.

కొద్దిరోజులు గడిచేక డ్రామాని మరింత రక్తి కట్టించడం కోసం ఓ ప్లాను వేశారంతా కలిసి. "గురూ, నువ్వు ఇంత గెలిచావు. ఇక రచ్చ గెలవాలి!" అన్నారందరూ ముక్త కంఠంతో ఒక నిర్ణయానికి వచ్చినవాళ్లల్లా.

"కాలేజీ గ్రౌండులో బహిరంగ సభ ఏర్పాటు చేసుకోండి, ప్రసంగిస్తా!" అన్నాడు సహచరులే కదా పోనీలే ఓ వరం ఇస్తే ఏం పోయిందీ అన్నట్టు.

"బహిరంగ సభ ఏర్పాట్లకి చాలా ఖర్చవుతుంది. అంత ఖర్చు నువ్వు భరించలేవు గానీ, ముందుగా మన ఆఫీసులో వాళ్లందరి ఫ్యామిలీస్‌తో కలిసి పిక్‌నిక్‌కి వెడదాం. అక్కడ నువ్వు ధర్మోపదేశంచేసి, వాళ్లకి మోక్ష మార్గం చూపించి, కష్టాలు తీరే టెక్నిక్కులు చెబుదువుగాని. మా కుటుంబాల వారికే ముందుగా ఆ బెనిఫిట్ దక్కాలి." అన్నారు వాళ్లు స్వార్థంతో రగిలిపోతూ.

ఉపదేశమైనా, ఉపన్యాసం అయినా వెరైటీగా సంస్కృత భాషతో మిళితమై, వేదాంత ధోరణిలో ఉండాలి తప్ప, సాదా సీదాగా మాట్లాడితే జనాల కెక్కదు. పైగా అది రాజకీయ నాయకుల ప్రసంగంలా ఉంటుంది. అందుకని ముందుగా కొన్ని వేదాంత గ్రంథాలు తీసి రాత్రిళ్లు కష్టపడి చదవటం ప్రారంభించేడు సుబ్రమణ్యం. సీనియర్ స్వామీజీలు, మఠాధిపతులు, తత్త్వవేత్తలు

*అప్పటికే ఆఫీసు వాళ్లంతా సపరివారంగా అక్కడకు చేరుకుని సుబ్రమణ్యం రాగానే లేచి నిలబడి నమస్కారాలు చేశారు. ఒకరిద్దరు ఆడవాళ్లు అతని కాళ్లమీద పడి, కొబ్బరి కాయలు కొట్టబోయారు. కాళ్లు నుజ్జవుతాయని భయపడి అతణ్ణి వెనక్కి లాగింది వెంకటలక్ష్మి.*

ప్రసంగించిన కేసట్లు కొని, తదేకంగా వినసాగేడు. ఎంత దేవుడి ప్రతినిధినైనా తనకు కూడా ఈ శ్రమ తప్ప లేదంటే, ఇంకా శాపం తాలూకు అవశేషం మిగిలిపోయి ఉండాలని అనుకున్నాడు సుబ్రమణ్యం. అయితే ఆ గ్రంథాలు చదువుతున్నప్పుడు, కేసట్లలో ఆ ప్రసంగాలు వింటున్నప్పుడూ అవన్నీ గతంలో తాను విన్నట్లు గానూ, ఆ అంశాలన్నీ తనకు ఆమూలాగ్రం తెలుసుకున్నట్లు గానూ అనిపించేది. బహుశా పూర్వజన్మలో అర్జునుడికి తనే బోధించాడేమోనని కూడా ఒక దశలో అనిపించిందతనికి.

వేదాంతం బోధించడమంత తేలికైన పని మరొకటి లేదనిపించిందతనికి. వెంటనే పిచ్చానందం కలిగింది. జ్ఞాన జ్యోతులేవో అతడిలో వెలిగి రెడీగా ఉన్నట్లు, వాటి సాయంతో సమాజంలోని అజ్ఞానరేఖకి దిగువున తిమిరాంధకారంలో కొట్టుమిట్టాడుతున్న వర్గాల వారికి తాను దారి చూపించబోతున్నట్టూ గోచరం కాసాగింది.

రేపు పిక్నిక్ ఉందనగా ఆ రాత్రి వెంకటలక్ష్మి అతని పక్కన చేరింది ఏదో చెబుదామని. "అనుగ్రహిస్తున్నాను చెప్పు!" అన్నాడు సుబ్రమణ్యం ప్రసన్న వదనంతో.

"అదిగో అదే వద్దంటున్నా!" కసురుకుంది. "ముందుగా మీరు మనిషవ్వండి. అప్పుడే నే చెప్పేవి మీ తలకెక్కుతాయి!" తర్వాత వెంకటలక్ష్మి చెప్పడం ప్రారంభించింది. "ఏవండీ. నా మాట కాస్తంత శ్రద్ధగా వినండి. మీ మానసిక పరిస్థితి నాకు ఆందోళన కలిగిస్తోంది. ఏ క్షణాన ఆ సాధువు మీకు కలిశాడో గానీ ఆ రోజునుంచి నా కాపరానికేదో కీడు కలిగిస్తోందనిపిస్తోంది. మిమ్మల్ని మీరు ఆత్మపరిశీలన చేసుకోండి. ఏం చేసినా, సాధించినా మనం మనిషిగానే సాధించాలి. అలౌకికమైన శక్తులూ, మహత్తులూ మనకి సంక్రమించే అవకాశం లేదు. అలా మభ్య పెట్టి ఎంతో మంది దొంగ సాధువులు, సన్యాసులు ప్రజల్ని మోసం చేస్తున్నట్టు మనం రోజూ వింటున్నాం. ఇన్ని తెలిసి మీరు కూడా అదే మార్గంలో వెళ్లడంలో అర్థం ఏవన్నా ఉందా? మీ బలహీనతల్ని మీ స్నేహితులు క్యాష్ చేసుకుని, మిమ్మల్ని ఆట పట్టిస్తున్నారు. మనం రేపు పిక్నిక్‌కి వెళ్లొద్దు. ఏదైనా ఒక విషయం మీద ఉపన్యాసం ఇవ్వాలంటే ఆ అంశంలో చాలా అవగాహన ఉండాలి. వేదాంతం సముద్రం లాంటిది. దాన్ని గురించి మీరేం చెప్పగలరు? అసలు అందులో మీరు గ్రహించేదెంత?" అంది నచ్చజెప్పే ప్రయత్నంలో.

ఆమె అలా అన్నందుకు కోపం తెచ్చుకోలేదు సుబ్రమణ్యం. రాక్షసుల మీద తప్పితే ఎవరిమీదా దేవతలకి కోపాలొచ్చిన దాఖలాలు లేవు. తన భార్య, అజ్ఞానానికి, ఎదురుగా భగవత్స్వరూపాన్ని పెట్టుకుని గమనించలేని ఆమె అంధత్వానికి ఆమెపై జాలి కలిగి ఆప్యాయంగా ఆమె తల నిమిరేడు.

"ఈ రాత్రి కలలో నా సంపూర్ణ స్వరూపాన్ని చూపించి, నీ సందేహాలు తొలగించి, నీకు జ్ఞానం ప్రసాదిస్తాను, పోయి పడుకో!" అన్నాడు తాపీగా.

"నాకు తెలియని సంపూర్ణ స్వరూపం ఏం ఉండి చచ్చిందీ? నేను బతికుండగా మీకు బుద్ధి రాదు. నా ఖర్మ!" అంటూ తల మీద కొట్టుకుంది.

మర్నాడు అయిష్టంగానే సుబ్రమణ్యంతో పిక్నిక్కు కెళ్లింది వెంకటలక్ష్మి.

అప్పటికే ఆఫీసు వాళ్లంతా సపరివారంగా అక్కడకు చేరుకుని సుబ్రమణ్యం రాగానే లేచి నిలబడి నమస్కారాలు చేశారు. ఒకరిద్దరు ఆడవాళ్లు అతని కాళ్లమీద పడి, కొబ్బరి కాయలు కొట్టబోయారు. కాళ్లు నుజ్జవుతాయని భయపడి అతణ్ణి వెనక్కి లాగింది వెంకటలక్ష్మి.

అందరూ టిఫిన్లూ, కాఫీలు సేవించాక, పూలు జల్లిన కుర్చీలో కూర్చుని, ఆపిల్ జ్యూస్ తాగి గొంతు సవరించుకున్నాడు సుబ్రమణ్యం. మహోదాత్తమైన వేదాంత శక్తిని అవహింపజేసుకుని

ఉపన్యాసం ప్రారంభించాడు.

"మిత్రులారా, పండిత పుత్రులారా! సభికులారా, పండితమ్మన్యులారా!"

ఒకళ్ల మొహాలు ఒకళ్లు చూసుకున్నారు ఆ సంబోధన విని. సంబోధనే ఇంత అద్భుతంగా ఉంటే ఇక వారి దివ్య సందేశం ఇంకెంత అద్భుతంగా ఉంటుందోనని వారందరూ పిండ్రాప్ సైలెన్సుతో కూర్చున్నట్లు సుబ్రమణ్యానికి అర్థమైంది.

"మీ ముఖారవిందాలు జ్ఞానామృత మృత బోధను కైంకర్యం చేయడానికి తహ తహలాడుతూ, కళకళ లాడుతూ కనిపిస్తున్నాయి. కళావంతులారా! మనిషికి కావలసిన జ్ఞాన దీపిక పెచ్చరిల్లి అంతః కరణతో ప్రభావితమై చలించిపోయి తదనుగుణంగా ఉష్ణరాహిత్యంతో మిళితమైతేనే మనిషికి జ్ఞానతృష్ణ కలుగుతుంది" అన్నాడు ఉపోద్ఘాతంలా.

ఆ ఉపోద్ఘాతం కాస్తా విద్యుద్ఘాతంలా తగిలింది అందరికీ. ఒక్క ముక్క కూడా అర్థం కాలేదు ఒక్కళ్లకి కూడా. అర్థం కాకపోతే ఏం? పదాలు బాగున్నాయి. ధార బాగుంది. అర్థం కాకపోవడమే వేదాంత లక్షణం అని తమలో తాము అనుకుని, సుబ్రమణ్యం కొలీగ్స్ అందరూ చప్పట్లు కొట్టి "ప్రొసీడ్ గురో, ప్రొసీడ్!" అని ఉత్సాహపరిచారు.

అంతే! వేదాంత పరిభాష వెల్లువెత్తి, ధారాపాతంగా ఉత్తుంగ తరంగాల్లా సుబ్రమణ్యం నోటి వెంట ప్రవహించడం ప్రారంభించింది.

"విహితమైన సుషుప్తికి ద్యోతకమవుతుందనుకునే ప్రభానల జ్వాల ఏదయితే ఉన్నదో అది కుంచితానంద కర్మ పరిపక్వతపై ఆధారపడి, విషణ్ణ హృదయ తిర్యక్ శక్తుల ప్రభావాన్ని మంట గలిపి, ఆర్భాటోద్భవ దైహిక గుణాలని పాటకరిస్తుంది. అల్పమైన దుర్భేద్య చంచరీక మధుకోమలాలు ఎన్నటికీ కమిలిపోవు. అయితే, అప్పుడే సర్వ ప్రావీణ్యం సంక్షుభితంగా దుఃఖ గుణ చతురస్రం అయ్యే ప్రమాదం ఉన్న సంగతి మనం గ్రహించాలి. అందువల్ల తస్మాత్ జాగ్రత్త!" అన్నాడు సుబ్రమణ్యం మందహాసం చేస్తూ.

చంటిపిల్లలు మెల్లగా ఏడుపు ప్రారంభించారు. ఆడవాళ్ల మొహాల్లో ఆందోళన మొదలైంది. "ఏమండీ వెడదామండీ. బంటీగాడికి వొళ్లు వేడెక్కుతోంది. ఝడుసుకున్నాడో ఏమో!" అంది ఒకావిడ పిల్లాణ్ణి ఎత్తుకుంటూ. స్నేహితులు మాత్రం "వెరీ గుడ్! రెచ్చిపో!" అంటూ ఈలలు వేసి, కేకలు పెట్టారు.

సుబ్రమణ్యం రెట్టించిన ఉత్సాహంతో మళ్లీ ప్రారంభించారు. తనకు గానీ, ఎదుటి వాళ్లకు గానీ ఇటువంటి సువర్ణావకాశం మళ్లీ రాదని సూక్ష్మగ్రాహి అయినందున అతడు క్షణంలో గ్రహించాడు.

"చిత్త చాంచల్యంతో యోచన చేసి, అభిముఖంగా ఆవాహన చేస్తే, నియమితానందమే నిర్నిమిత్తమై భౌతిక ముక్తిని నిశ్చయిస్తుంది. ఆత్మ సంరక్షణకు దృగ్గోచరమైన భస్మకాంతులు కరుణించి, స్పష్టమైతే ఇక తప్పించుకోవడం నీ వశమా? కూపస్థ మండూకానికి కూష్మాండ లేహ్యం నైవేద్యం పెడితే ఏమవుతుంది? విలోమమే విప్రలంభం కాదా? ప్రాదుర్భూతం ఇంద్రియ నిగ్రహాన్ని ప్రశ్నిస్తే అఖండంగా వెలిగే భావ సంపత్తి వివర్ణమై క్రోధ ప్రవాసాల సంతుష్టిని పొంది, నీకు, నీ కుటుంబానికి కర్మిష్టిగా జీవ పరిపుష్టిని కలిగించి, వీగిపోతుంది. పరమాత్మ ఆస్వాదించిన అనంతత్వం ఏదీ? కనిపించదే? అది దృగ్గోచరమా? అస్తిత్వం అపసవ్య దిశలో పయనిస్తూ ఉంటే దాని దిశ మళ్లించాలి. దానికి సంయక్ దృష్టి, నిత్యపుష్టి కావాలి. అది నిన్ను ఆవహించే ఉంటుంది. అదే దుర్భేద్యమైన జ్ఞాన సోపానం. దాన్ని గమనించు ముందు. ఆనాడే నీకు భక్తి, ముక్తి, విముక్తి, విభక్తి! డోలాయమాన పటాటోప పరివేష్టిత ప్రచండ క్షితిజ నిక్షేప కర్మాంతర భయ భద్ర విహ్వలత్వంతో.... బ్రహ్మాండ భావ భంగ బర్బరీక బర్హిణ బార్హత్య .... బార్హత్య ... బా... బా... " ఆయాసపడిపోతూ ఆగిపోయాడు సుబ్రమణ్యం.

ఈలోగా ముందు వరసలో భార్య 'హా...' అంటూ ఓ వెర్రికేక పెట్టి వెనక్కి విరుచుకుపడింది. అందరూ కంగారుపడి ఆమెకు సపర్యలు ప్రారంభించారు. భార్యకేదో అయిందని కృష్ణారావు బెంబేలెత్తిపోయాడు.

"సుబ్బులూ, సుబ్బులూ ... ఏమైందే? ఎలా ఉందే?" అంటూ సుబ్రమణ్యం వైపు తిరిగి "ఒరేయ్! సుబ్బిగా నీ పిచ్చి వాగుడు ఎంత పని చేసిందో చూడరా! ఎన్నో కష్టాలని, ఉపద్రవాల్ని సైతం తట్టుకున్న మా ఆవిడ నీ వాగుణ్ణి మాత్రం తట్టుకోలేకపోయిందిరా. అదేం వాగుడురా నీ బొంద, పైత్యం ప్రకోపించినట్టు? నువ్వు మాట్లాడిన దాంట్లో ఒక్క వాక్యానికైనా అర్థం ఉందా? అదిట్రా వేదాంతమంటే? పండితులెవరన్నా వింటే బూతులనుకోరూ? నువ్వు దైవాంశ సంభూతుడివి కాదురా, దైవాంశ సం 'బూతు'డివి!!" అంటూ కృష్ణారావు తీవ్రంగా దైవ దూషణ చేశాడు.

ఎప్పుడూ 'మీరు, మీరు' అని సంబోధించే తన జూనియర్, కృష్ణారావు ఒక్కసారిగా తన గౌరవాన్ని మంట కలుపుతూ 'అరే, ఒరే' అని సంబోధిస్తూ తిట్లు లంకించుకునే సరికి సుబ్రమణ్యానికి పట్టరాని ఆవేశం కలిగింది. చేతిలో సుదర్శన చక్రం ఉండి ఉంటే కృష్ణారావు చచ్చిపోయి ఉండేవాడు అనుకున్నాడు. ఇంతలో వెంకటలక్ష్మి వచ్చి, అందరికీ క్షమాపణలు చెప్పి, ఆటోలో సుబ్రమణ్యాన్ని బలవంతంగా తీసుకుపోయింది.

ఆ సాయంత్రం కృష్ణారావు సుబ్రమణ్యం ఇంటికొచ్చాడు. "స్వామీ. నన్ను క్షమించండి. ఇంక మీరు అవతారం చాలించే సమయం ఆసన్నమైంది. అదిగో పుష్పక విమానం!" అంటూ కిటికీలోంచి ఓ తెల్లటి వ్యాన్‌ని చూపించాడు. దాని మీద "మానసిక రోగ చికిత్సాలయం" అని ఎర్రటి అక్షరాలతో రాసుంది. తెల్ల బట్టల్లో ఉన్న ఇద్దరు లోపలికి వస్తూ కనిపించారు.

"పిచ్చాసుపత్రా?" ఒక్క గావుకేక పెట్టి, వంటింట్లోకి పారిపోయి, వెంకటలక్ష్మిని చుట్టేసుకుని బావురుమన్నాడు సుబ్రమణ్యం. ■



## ప్రియాంక ముచ్చట్లు

మిస్ఇండియా కిరీటం గెలుచుకుని బాలీవుడ్‌లోకి అడుగు పెట్టిన నటి ప్రియాంకచోప్రా. "మిస్ఇండియా కిరీటం గెలుచుకున్న రోజు మరువలేనిది. జీవితంలో ఎవరి మీదా ఆధారపడకుండా వుండేంతగా స్వాతంత్ర్యం సంపాదించుకోవాలనేది నా ఫిలాసఫీ. చంద్రమండలం మీద నా కోసం ఓ ఇల్లు కట్టుకోవాలని నా ఆశయం. ఆకాశం లోంచి కిందికి ఎక్కడికో లోతుల్లోకి పడిపోతానని, మతిస్థిమితం తప్పుతానేమో అనీ ఓ భయం నన్ను పీడిస్తుంటుంది. 'మై ఫెయిర్ లేడీ'లో ఆడ్రే హెప్‌బర్న్, 'ఉమ్రావ్ జాన్'లో రేఖ చేసిన పాత్రల వంటివి చేయాలని వుంది. దొంగతనం చేసే అవకాశమొస్తే టవర్ ఆఫ్ లండన్ నుంచి కోహినూర్ వజ్రాన్ని తీసుకొచ్చేస్తా!" అంటూంది.